అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 253 | శనివారం 5 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్‌కు ఆమోదం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సమావేశమైన 50వ సీఆర్డీఏ అథారిటీ రాజధాని నిర్మాణానికి అవసరమైన కీలకమైన నిర్ణయాలను తీసుకుంది. మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీ, ఆర్థిక శాఖ, సీసీఎల్ఏకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధాని పరిధిలో మరో 20,494 ఎకరాల మేర భూ సమీకరణకు అథారిటీ ఆమోదం తెలిపింది. పలనాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కార్లపూడిలేమల్లే, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లో ఈ భూ సమీకరణ చేసేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని ఇచ్చింది. రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివద్ధి ప్రాజెక్టులకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు ఆమోదాన్ని తెలిపింది. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలలో ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీల్లోని దాదాపు 58 ఎకరాల్లో ఈ హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ఎఫ్‌పిని ఆహ్వానించేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది. అలాగే అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హొటళ్లకు సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ చేసిన ప్రతిపాదనలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని - మిగతా3లో





# బడిబాట పట్టేందుకు సాయం

- చిన్నారుల ఆవేదన విని చలించిపోయిన మంత్రి లోకేష్
- పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య
- జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు
- నెల్లూరులోని ఈ చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్నివిధాల అండగా నిలుస్తాం’



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

చదువంటేనే అమ్మో అని భయపడిపోతుంటారు విద్యార్థులు. అలాంటిది మాకు చదువు చెప్పించండి సారూ! అంటూ నెల్లూరులో భిక్షాటన చేసే ఇద్దరు బాలురు అధికారులను బతిమాలిన సంఘటన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకష్ దృష్టికి వెళ్లింది. దీనిపై ఆయన వెంటనే ఎక్స్ వేదికగా ఇలా స్పందించారు. ’నెల్లూరు విఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. ఆ చిన్నారుల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను. పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు. నెల్లూరులోని ఈ చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్నివిధాల అండగా నిలుస్తాం’ అని పోస్ట్ చేశారు. అలాగే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వెంకటరామ శ్రీకాంత్ అనే - మిగతా3లో

# ఓటేసిన వారిని కాటేస్తారా?

- తండ్రికి మించిన అబద్ధాలు లోకేష్ మాట్లాడుతున్నారు
- మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత బొత్స సత్యనారాయణ
- ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లో రెండు పక్షాలు ఉంటాయి
- చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇద్దరు హామీలు ఇచ్చారు. నెలలు గడుస్తున్నాయి. ఆ హామీలు ఎప్పుడు అమలు చేస్తారు?



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి పార్వతీపురం**

తండ్రికి మించిన అబద్ధాలు లోకేష్ మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. శనివారం వైఎస్సార్‌సీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. రీజనల్ కో-ఆర్డినేటర్ కురుసాల కన్నబాబు. అరకు ఎంపీ గుమ్మా తనూజ రాణి, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ మంత్రులు పాముల పుష్ప శ్రీవాణి, పీడిక రాజన్న దొర, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, విశ్వాసరా యి కళావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లో రెండు పక్షాలు ఉంటాయి. ఒకటి అధికార పక్షం - మిగతా3లో



## సానా సతీష్ బాబు ఇంటికి
# వంగవీటి రాధ

**ప్రస్తుత రాజకీయాలపై సానా సతీష్ తో మంతనాలు**

**అంకుశం ప్రతినిధి కాకినాడ జూలై 5**

కాపు ఉద్యమ నేత వంగవీటి రంగా తనయుడు వంగవీటి రాధా కాకినాడ జిల్లాలో పర్యటించారు ఇటీవల కొన్ని జిల్లాల్లో వంగవీటి రాధా పర్యటిస్తూ వంగవీటి రాధా విగ్రహాలను ఆవిష్కరిస్తూ కాపులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు ఇందులో భాగంగా కాకినాడకు వచ్చిన వంగవీటి రాధా రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు నివాసానికి చేరుకున్నారు సానా సతీష్ బాబు ఆహ్వానం మేరకు వంగవీటి రాధా ఆయన నివాసానికి చేరుకొని రాజకీయంగా - మిగతా2లో



# హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్‌కు ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

తెలిపింది. మందడంలో వివాంతా, హిల్టన్ హెటల్స్, తుళ్లూరులో హయత్ రీజెన్సీ, లింగాయపాలెం నోవోటెల్ సమీపంలో ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి 2.5 ఎకరాల చొప్పున కేటాయిస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. క్వాలిటీ బేస్డ్ సెలెక్షన్ ప్రాతిపదికన ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలియచేసింది. రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు కష్ణానది నుంచే ఇసుకను డ్రెడ్జింగ్ చేసుకునేందుకు సీఆర్డీఏకి అనుమతి మంజూరు చేసింది. ప్రస్తుతం రాజధానిలో రూ.49,040 కోట్ల విలువైన పనులు జరుగుతున్న రీత్యా రానున్న రెండేళ్లలో వివిధ ప్రాజెక్టులకు 160 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని సీఆర్డీఏ అంచనా వేసింది. రాజధాని నిర్మాణానికి అవసరం అయ్యే ఇసుకను ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టింగ్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని జలవనరుల శాఖను సీఆర్డీఏ కోరింది. రెండేళ్ల పాటు రాజధాని ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. ఇసుక డీసిల్టేషన్ ప్రక్రియకు రూ.286 కోట్ల మేర వ్యయం కానున్నట్టు అథారిటీ సమావేశంలో అధికారులు తెలిపారు.



రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు

అమరావతి రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు కూడా సీఆర్డీఏ అథారిటి ఆమోదాన్ని తెలిపింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు 2 ఎకరాలు, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు 2 ఎకరాలు, స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు 5 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌కు 0.495 ఎకరాలు, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీకి 12 ఎకరాలు, ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడెమీకి 12 ఎకరాలు కేటాయిస్తూ సీఆర్డీఏ అథారిటీ అమోదం ఇచ్చింది. అలాగే ఆదాయపు పన్ను శాఖకు 2 ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్‌కు 2 ఎకరాలు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 0.40 ఎకరాలు, ఎస్‌బీకి 0.50 ఎకరాలు, బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్‌కు 0.50 ఎకరాలు, కిమ్స్ ఆస్పత్రి, మెడికల్ కళాశాలకు 25 ఎకరాలు, భారతీయ జనతా పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం 2 ఎకరాలను, బాసిల్ వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు 4 ఎకరాలను కేటాయించేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని ఇచ్చింది. అలాగే గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, అంబికా గ్రూప్‌లకు గతంలో కేటాయించిన 1.40 ఎకరాలను రద్దు చేస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. రాజధాని ప్రాంతంలోని మంగళగిరి సమీపంలో ఉ%-%15 రహదారిపై నాలుగులేన్ల ఆర్వోబీ నిర్మాణానికి సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. రాజధాని అమరావతిలో స్ఫూర్తినిచ్చేవారి స్మారక చిహ్నాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మేరకు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల్లో నిర్మించే ఎకో పార్కులకూ మంచి పేర్లను పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త ప్రాజెక్టుల కోసం అధికారులు ఎలాంటి బేషజాలు లేకుండా ప్రయత్నాలు చేయాలని సూచించారు. అమరావతి రాజధాని రాష్ట్ర ప్రజల సెంటిమెంట్ అని, గతంలో రాష్ట్ర సచివాలయం వేగంగా రికార్డు సమయంలో నిర్మించామని, అదే స్ఫూర్తితో పనులు పూర్తి చేయాలని అన్నారు. అమరావతిలో ఎయిర్ పోర్టు నిర్మాణం విషయంలో కేంద్రంతో సంప్రదింపులు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రాజధానిలో నిర్మించతల పెట్టిన ఏ ప్రాజెక్టూ ఆలస్యం కాకుండా చూడాలన్నారు. కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు అనుమతులను వేగవంతంగా ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణ పనులు సరిగ్గా చేయని సంస్థలకు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని, గడువులోగా పూర్తి చేసేలా నిర్దేశించాలని ముఖ్యంత్రి చంద్రబాబు అన్నారు.

# ఓటేసిన వారిని కాటేస్తారా?

-మొదటిపేజీ తరువాయి

రెండోది ప్రతి పక్షం, ప్రతి పక్షం బాధ్యత ప్రజలు పడుతున్న ఇబ్బందులపై గొంతుగా నిలవడం. ఇచ్చిన హామీలపై నిలదీయడం ప్రతి పక్షం బాద్యత. అమలు కానీ హామీలపై అడిగితే కేసులు పెట్టడం, నలకమందం అనడం సంప్రదాయం కాదు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇద్దరు హామీలు ఇచ్చారు. నెలలు గడుస్తున్నాయి. ఆ హామీలు ఎప్పుడు అమలు చేస్తారు?" అంటూ బొత్స ప్రశ్నించారు. 40 శాతం ఓట్లు ఉన్న మాకు ప్రజలు తరపున అడిగే హక్కు ఉంది. జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామీణ స్థాయిలో ఈ మోసాలపై నిలదీస్తాం. ఏడాది పాలనలో ఉద్యోగాలు తీసి.. నిరుద్యోగ భృతి మాట లేకుండా చేశారు. ఈ ఏడాది నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి రూ.36 వేలు ఎప్పుడు ఇస్తారు?. మా ప్రభుత్వంలో హామీల అమలు కోసం మేనిఫెస్టోను జేబులో పెట్టుకుని తిరిగితే.. కుటమి నాయకులు అమలు చేయలేక వారి మేనిఫెస్టోను బిరువాలో పెట్టారు." అంటూ బొత్స దుయ్యబట్టారు.

"పువ్వు పుట్టిగానే పరిమళించినట్లు లోకేష్ మంత్రి అయ్యారు. తండ్రికి మించిన అబద్ధాలు లోకేష్ మాట్లాడుతున్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం "పేరు గొప్ప.. ఊరు దిబ్బ" అన్నట్లు ఉంది. ఏడాది పూర్తి అయినా కేంద్రం ఇచ్చిన సాయం తప్ప రాష్ట్ర హామీ ఏమైంది?. సభ సాక్షిగా మే నెలలో ఇస్తామని చెప్పిన మంత్రి లోకేష్ ఏ మే నెలలో ఇస్తారో చెప్పాలి. వైద్య విద్యార్థులపై ఆడ పిల్లలు, చిన్న పిల్లలు అని చూడకుండా లాఠీఛార్జ్ చేయడం ప్రభుత్వ ధర్మం కాదు. ఏమి




చేసిన అడిగే వారే లేరని వ్యవహరించడం సరికాదు. మనిషికి ఉన్న ఆశపైనే మోసపురిత రాజకీయాలు చంద్రబాబు చేస్తారు. ..చంద్రబాబు ఎప్పుడూ రైతులు, మహిళాలనే మోసం చేసి ముఖ్యమంత్రి అవుతున్నారు. రాష్ట్రంలో రైతులకు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. సరైన గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత ప్రభుత్వనిదే. వాటిపై మాట్లాడితే కేసులు పెట్టి తాట తీస్తామని వ్యాఖ్యలు చేస్తారా?. ఉపాధి హామీలో ఎప్పుడైనా మూడు నెలల బకాయిలు చెల్లించకుండా ఉంచారా?. రెక్క ఆడితే కానీ డొక్కా ఆడాని వారిని ఇబ్బందులకు గురి చేస్తారా?. మంత్రి పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు" అంటూ బొత్స నిలదీశారు.

**కూటమి సర్కార్ నయ వంచన: కన్నబాబు**

మాజీ మంత్రి కురుసాల కన్నబాబు మాట్లాడుతూ.. మోసపోయింది ప్రజలు తప్పు.. చంద్రబాబు కాదు. ఓటేసిన వాడిని కాటేసిన వారు ఎవరైనా ఉన్నారా అంటే అది చంద్రబాబే.. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పథకాలు కాపీ కొట్టి.. పక్క రాష్ట్రాల్లో కొన్ని కాపీ కొట్టి నయవంచన చేశారు. 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని చేతులెత్తేసిన ఘనత చంద్రబాబుది. ఎన్నికల సమయంలో హామీలు అమలు చేస్తామని బాండ్లపై సంతకాలు చేసిన హామీ ఏమయింది?. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్య పరచాలి. ఏడాది పాలనలో ఏవిధంగా సంక్షేమ పథకాలు అమలు చేయలేదో ప్రజలకు వివరించాలి. సంక్షేమ పథకాలు అమలు చేసామని చెప్పిన చంద్రబాబును ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. ఎన్నికల్లో ప్రజల్లో మోసం చేసే గెలిచిన నాయకుల్లో చంద్రబాబు గిన్నిస్ రికార్డులు సాధిస్తారు. ఎన్నికల మేనిఫెస్టోలో బాబు ష్యూరిటీ అని చంద్రబాబు ప్రమాణం చేశారు. తల్లి వందనం కార్యక్రమంలో సర్పంచ్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి పథకం రాకుండా చేశారు. రాష్ట్రంలో లక్షలాది మహిళాలకు తల్లికి వందనం రాలేదు అన్నది నిజం. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పచ్చి అబద్ధాలు ఆడి అధికారం దక్కించుకున్నారు. గతంలో కూడా ఆనాడు చంద్రబాబు 89 వేల కోట్లు రుణ మాఫీ చేయ్యల్సి వస్తే 15వేల కోట్లు మాత్రమే రుణ మాఫీ చేశారు. మీరు కనబడితే తొలి అడుగు కాదు తొలిసారిగా మిమ్మల్ని నిలదీస్తారు ప్రజలు. మా ప్రభుత్వంలో ఇచ్చిన సంక్షేమన్ని నేరుగా ఇంటికి వెళ్లి తెలియజేశాం. మీరు చేసిన ప్రతి అరాచకాన్ని 2.0 లో ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకుంటారు" అని కన్నబాబు చెప్పారు.

# ఏపీ కేంద్రంగా ఉగ్రకార్యాకలాపాలు

**విజయవాడ :** భారత దేశంలో ఉగ్రవాదులు అంటే గుర్తుకు వచ్చేది జమ్మూ కశ్మీర్, తర్వాత రాజస్థాన్, పంజాబ్, ఢిల్లీ, ముంబై గుర్తొస్తాయి. కానీ, ప్రస్తుతం దేశమంతా ఉగ్రవాదులు విస్తరిస్తున్నారు. అయితే ఇంతకాలం ప్రశాంతం అనుకున్న ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా పట్టుబడుతున్న ఉగ్రవాదులు తెలుగువారు ఉలిక్కిపడేలా చేస్తున్నారు. ఈ ఘటనలతో ఆంధ్రప్రదేశ్ ఉగ్రవాదుల ఆశ్రయంగా మారిందా అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మే నెలలో విజయనగరంలో ఇద్దరు ఉగ్రవాదులను ఎన్ఐఏ అరెస్టు చేసింది. పేలుళ్లకు కుట్ర పన్నిన సమయంలో పక్కా సమాచారంతో ఇద్దరిని అరెస్టు చేశారు. దీంతో ప్రశాంతంగా ఉండే విజయనగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇక తాజాగా రాయలసీమలోని అన్నమయ్య జిల్లాలో మరో ఇద్దరు ఉగ్రవాదులు పట్టుపడ్డారు. ఈ ఘటన ఆంధ్రప్రదేశ్‌లో కలకలం రేపింది. 30 ఏళ్లుగా పరారీలో ఉన్న ఇద్దరు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులు, అబూబక్కర్ సిద్దీక్(60), మొహమ్మద్ అలీ అలియాస్ యూనస్ (కేరళలోని మేళపలయం), తమిళనాడు యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్), ఆంధ్రప్రదేశ్ పోలీసుల సహకారంతో జూన్ 30న అరెస్టయ్యారు. వీరు 1995లో చెన్నైలో హిందూ మున్నాని కార్యాలయంలో బాంబు పేలుడు, నాగూరులో పార్సిల్ బాంబు దాడి, 1999లో చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూరు, కేరళలో ఏడు చోట్ల బాంబు దాడులు, 2011లో ఎల్.కే. అద్వానీ రథయాత్ర సమయంలో పైపు బాంబు దాడి కుట్రతో సహ అనేక ఉగ్రవాద కార్యకలాపాల్లో నిందితులుగా ఉన్నారు.అబూబక్కర్ సిద్దీక్, మొహమ్మద్ అలీ అలియాస్




యూనుస్ రాయచోటిలో మారువేషంలో జీవనం సాగిస్తున్నారు. సిద్దీక్ స్థానియ యువతిని పెళ్లి చేసుకుని ఇక్కడే అందరితో కలిసిపోయాడు. స్థానికులతో పరిచయాలు పెంచుకున్నాడు. చీరల వ్యాపారం చేస్తున్నాడు. మహ్మద్ అలీ మరో చిరు వ్యాపారం చేస్తున్నాడు. స్థానికులు వీరి గురించి తెలియకుండా సహకారం అందిస్తూ వచ్చారు.చెన్నై ఇంటెలిజెన్స్ బ్యూరో, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) రెండు నెలల పాటు వీరిపై నిఘా పెట్టాయి. స్థానిక పోలీసుల సహాయంతో వీరిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు తర్వాత వీరిని తమిళనాడుకు తరలించారు, అక్కడ మరింత దర్యాప్తు జరుగుతోంది. ఈ ఘటన స్థానికుల్లో భయాందోళన కలిగించింది. ఇంతకాలం ఉగ్రవాదులు తమ మధ్య సాధారణంగా తిరుగుతూ ఉండటం షాక్‌కు గురిచేసిందిఆంధ్రప్రదేశ్ ఉగ్రవాదులకు ఆశ్రయంగా మారుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రాయచోటి వంటి చిన్న పట్టణాల్లో ఉగ్రవాదులు మారువేషంలో దాక్కున్న సంఘటనలు బయటపడటంతో జాతీయస్థాయిలో చర్చనీయాంశమైంది.ఆంధ్రప్రదేశ్‌లో గతంలోను పలుమార్లు ఉగ్రవాదులు పట్టుబడ్డారు. 2007లో హైదరాబాద్‌లోని మక్కా మసీదు వద్ద జరిగిన బాంబు పేలుళ్లు, 2013లో దిల్‌సుఖ్‌నగర్ బాంబు దాడులలో భారతీయ ముజాహిదీన్ (ఐఎమ్) వంటి సంస్థలతో సంబంధం ఉన్న ఉగ్రవాదులు పట్టుబడ్డారు. ఈ ఘటనలలో ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు ఉగ్రవాదులకు తాత్కాలిక ఆశ్రయంగా ఉపయోగపడినట్లు దర్యాప్తులో తేలింది. 2014?16 మధ్య, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధాలున్న కొందరు వ్యక్తులు గుర్తించబడ్డారు. ఎన్ఐఏ. దర్యాప్తులో గుంటూరు, నెల్లూరు వంటి ప్రాంతాలలో ఐఎస్ రిక్రూట్‌మెంట్ కార్యకలాపాలకు సంబంధించిన కొందరు అనుమానితులు అరెస్టయ్యారు. మదనపల్లి, రాజమండ్రిలో కూడా ఉగ్రవాదులను ఎన్ఐఏ అరెస్టు చేసింది. జమ్మూ కశ్మీర్‌కు చెందిన ఉగ్రవాది గతంలో మదనపల్లికి చెందిన యువతిని పెళ్లి చేసుకుని ఇక్కడే స్థిరపడ్డాడు. చాలాకాలం తర్వాత అతడిని ఎన్ఐఏ గుర్తించింది. ఎల్‌కే.అధ్వానీ హత్యకు యత్నించిన ఉగ్రవాదులను 2013లో రాజమండ్రిలో పోలీసులు అరెస్టు చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు ప్రధానంగా జమ్మూ కాశ్మీర్ లేదా ఇతర ఉత్తర రాష్ట్రాలతో పోలిస్తే తక్కువగా ఉన్నప్పటికీ విజయనగరం, రాయచోటి వంటి సంఘటనలు రాష్ట్రంలో నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి.

## పరిశ్రమల కేంద్రంగా ఎన్టీఆర్ జిల్లా

-మొదటిపేజీ తరువాయి

కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా ఉన్న వనరులను గుర్తించేలా టీంలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి కాంక్షకులుగా ఉన్న వారిని గుర్తించి.. వారి సలహాలను తీసుకుంటామన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. అగ్రికల్చరల్, ఇండస్ట్రీయల్, సర్వీస్ సెక్టార్లపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన చేయూతను ఇస్తామని ప్రకటించారు. ఏడాదికి ఏడాదికి లక్ష్యాలను నిర్దేశించుకుని.. వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా తీర ప్రాంతాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ ఆధారిత నియోజకవర్గాలలో వ్యవసాయం, పరిశ్రమలు నెలకొల్పడంపై శ్రద్ధ పెడుతున్నామని అన్నారు. బ్యాంకుల నుంచి సబ్సీడీ రుణాలు ఇప్పించి.. వారు ఆర్థికంగా నిలబడేలా చేస్తామని తెలిపారు. రాష్ట్రంతో పాటు, ఇతర రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఈ ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చేలా అనుమతులను సరళతరం చేస్తామని మంత్రి అన్నారు. మైనింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి.. అవసరమైన అనుమతులు ఇస్తామని అన్నారు. పర్యాటక ప్రదేశాల సందర్శనకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని.. అందుకే జిల్లాలో ఆయా ప్రదేశాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసి ప్రజలు తిలకించేలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తామన్నారు మంత్రి. కొండపల్లి బొమ్మల ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు కళాకారులను ప్రోత్సహిస్తామని అన్నారు. అమరావతి నుంచి అనేక ప్రధాన ప్రాంతాలకు వెళ్లేలా ప్రధాన రహదారులు అనుసంధానం చేస్తామన్నారు. త్వరలోనే ఎక్స్ ప్రెస్ హైవే కూడా వస్తున్న నేపథ్యంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్చలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రతీ అంశాన్ని పరిగణలోకి తీసుకుని అన్ని విధాలా ఎన్టీఆర్ జిల్లాను అభివృద్ధి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా చర్చించామని.. తప్పకుండా త్వరలోనే ఫలితాలను అందరూ చూస్తారని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, ఎమ్మెల్యేలు, కలెక్టర్ లక్ష్మీశా తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట పట్టేందుకు సాయం

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తికీ ఆపదలో అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు మంత్రి లోకేష్. రోజు కూలీ చేసుకుంటూ బతికే శ్రీకాంత్ తీవ్ర అనారోగ్యంతో మంచం పట్టడంతో వాళ్ల కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చికిత్సకు రూ.9 లక్షల వరకూ ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పడంతో.. చివరి ప్రయత్నంగా తమ సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీకాంత్‌తో పాటు, ఆయన తండ్రి కూడా అనారోగ్యంగా ఉన్నారని.. దయచేసి ఆదుకోవాలని ఎక్స్ వేదికగా ఓ యూజర్ చేసిన అభ్యర్థనకు చలించిపోయిన మంత్రి లోకేష్ స్పందించారు. వీలైనంత త్వరగా సాయం అందిస్తామని తెలిపారు.

## ఐదేళ్లు అరాచకాలు చేసి..

## ఇప్పుడు నీతులు చెబుతున్నారా?

-మొదటిపేజీ తరువాయి

క్లియర్‌గా ఉంటే తమకు ఎలాంటి సంబంధం లేదని జగన్ రెడ్డి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగయ్య మృతితో ఎలాంటి సంబంధం లేనప్పుడు కుటుంబాన్ని ఎందుకు పరామర్శించారని మంత్రి ప్రశ్నించారు. కక్షపూరిత రాజకీయాలకు జగన్ కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారని విమర్శించారు

## సానా సతీష్ బాబు ఇంటికి వంగవీటి రాధ




-మొదటిపేజీ తరువాయి

వివిధ అంశాలపై చర్చించుకున్నారు సానా సతీష్ బాబు నివాసానికి వచ్చిన వంగవీటి రాధాకు గజమాలతో సత్కరించి తెలుగుదేశం పార్టీ శ్రేణులు నాయకులు ఘన స్వాగతం పలికారు సానా సతీష్ బాబు నివాసంలో విందు రాజకీయాలు జరగడంతో కాకినాడ జిల్లాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది గతంలో కాకినాడ జిల్లాలో కాపులందరూ ఐకమత్యంతో ఒకే వేదిక మీద అందరూ కలిసికట్టుగా ఇటీవల కార్యక్రమాలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్న రాజప్ప జ్యోతుల నెహ్రూ ఎమ్మెల్సీ రాజశేఖర్ కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్ ఆంధ్ర కాపు సద్భావన సంఘం అధ్యక్షులు వైవి దాసు కాపు సంఘం నాయకులు ఆకుల రామకృష్ణ పెద్ద ఎత్తున కాపు సంఘం నాయకులు కూటమి నాయకులు ఈ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు గత వారం రోజులుగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, కాకినాడ జిల్లాలో ఉంటూ అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ తెలుగుదేశం పార్టీ నాయకులకి శ్రేణులకు అందుబాటులో ఉండడంతో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివస్తున్నారు సానా సతీష్ బాబు కాకినాడ జిల్లాలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాల్లో అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తూ జనంతో మమేకమైతు ఎక్కడికక్కడ ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ ముందుకు వెళుతున్నారు సానా సతీష్ బాబు ఎక్కడ వెళ్ళిన ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది ప్రతి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులతో కలిసి పార్టీ శ్రేణులు అందరినీ కూటమి నాయకులందరినీ కలుపుకొని సానా సతీష్ బాబు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

## మళ్లీ వైసీపీ గూటికి విజయసాయి

**నెల్లూరు :** వైసీపీలోకి విజయసాయిరెడ్డి వస్తారా? అందుకు అవసరమైన చర్చలు సాగుతున్నాయా? జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసారా? విజయసాయిరెడ్డి సైతం మొగ్గు చూపారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల పార్టీ ముఖ్య నేత జగన్మోహన్ రెడ్డి వద్ద ఇదే విషయాన్ని ప్రస్తావించినట్లు తెలుస్తోంది. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉందని.. విజయసాయి రెడ్డి లాంటి నేత ఉంటే బాగుంటుందని.. విజయసాయిరెడ్డిని పార్టీలోకి పెద్దమంటూ ఆయన ప్రతిపాదన పెట్టినట్లు సమాచారం. అయితే సాయి రెడ్డి వస్తే తనకు ఎటువంటి అభ్యంతరం లేదని జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లు ప్రచారం సాగుతోంది. ఒకవేళ విజయసాయిరెడ్డి వైసీపీలోకి వస్తే అది సంచలన అంశంగా మారనుంది.వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో విజయసాయి రెడ్డికి సుదీర్ఘ అనుబంధం ఉంది. ఆ కుటుంబ ఆడిటర్ గా ఉండే విజయసాయిరెడ్డి జగన్మోహన్ రెడ్డికి దగ్గరయ్యారు. ఆయన పరిశ్రమలకు సంబంధించి అన్ని కార్యకలాపాలను చూసుకునేవారు. అందులో భాగంగానే జగన్ పై వచ్చిన అవినీతి కేసుల్లో కూడా విజయసాయిరెడ్డి నిందితుడిగా మారారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు 16 నెలల పాటు జైలు జీవితం కూడా అనుభవించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు, ఆ పార్టీ విస్తరణ, కేంద్ర పెద్దలతో సాన్నిహిత్యం, పార్టీని అధికారంలోకి తీసుకుని రావడం వెనుక విజయసాయిరెడ్డి కృషి ఉంది. అయితే 2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత విజయసాయిరెడ్డి అనూహ్యంగా పార్టీకి గుడ్ బై చెప్పారు. అయినా సరే ఎక్కడా జగన్మోహన్ రెడ్డి పై వ్యతిరేకంగా మాట్లాడలేదు.వైయస్సార్ కాంగ్రెస్( పార్టీ సైతం విజయసాయి రెడ్డికి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చింది. 2014లో 67 సీట్లతో గౌరవప్రదమైన ప్రతిపక్ష హోదాను దక్కించుకుంది. దీంతో తొలి రాజ్యసభ పదవిని దక్కించుకున్నారు విజయసాయిరెడ్డి. అది మొదలు కేంద్ర పెద్దలతో సాన్నిహిత్యం పెంచుకున్నారు.

# రాంనగర్, నాయక్ నగర్ అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మిస్తాం





**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**ఎంపీ అంబికాతో పాటు పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నేతలు, కార్యకర్తలు**

**సీఎం చంద్రబాబు స్ఫూర్తితో నా కుమార్తె అశ్రిత పీ4లో ముందుకొచ్చారు**

**రాష్ట్రంలో ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేర్చాం.. ఎంపీ అంబికా**

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 5:** అనంతపురం నగరంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్న రాంనగర్, మారుతి నగర్, నాయక్ నగర్ రైల్వే లైన్ల వద్ద అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మించబోతున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని మారుతీనగర్ లో నిర్వహించిన సుపరిపాలన తొడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మారుతి నగర్ ఫస్ట్ క్రాస్ లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పథకాలని వివరిస్తూ ఇందులో మీకు ఏవి వచ్చాయి.. ఏవి రాలేదన్నది ఆరా తీశారు. దాదాపు అన్నిచోట్ల ప్రభుత్వ పని తీరుపై హర్ష వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తొలి ఏడాదిలోని కీలకమైన హామీలన్నీ నెరవేర్చిన ప్రభుత్వమిది అన్నారు. అందుకే ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. పాఠశాల ప్రారంభం రోజే తల్లికి వందనం ఇచ్చారని.. మెగా డీఎస్సీ, ఉచిత సిలిండర్లు, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు వంటివి చేశామన్నారు. తొలి ఏడాదిలో 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకురావడంతో పాటు 8.50 లక్షల ఉద్యోగాలు కూడా ఇచ్చామన్నారు. 2047కల్లా పేదరికం అన్నది లేకుండా చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమం పట్ల దగ్గుపాటి ఫౌండేషన్ ఫౌండర్, తన కుమార్తె అయిన దగ్గుపాటి అశ్రిత ఆకర్షితులై 25 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఈ 25 కుటుంబాల బాధ్యత దగ్గుపాటి ఫౌండేషన్ చూసుకుంటుందన్నారు. రాంనగర్, నాయక్ నగర్ లో రైల్వే లైన్ అండర్ పాస్ లేకపోవడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, త్వరలోనే వీటిని నిర్మించేందుకు భూమి పూజ జరుగుతుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ఇచ్చిన హామీలను నెరవేర్చామన్నారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, తమ ప్రభుత్వానికి మద్దతు చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ ఇంచార్జ్ గోళ్ళ సుధాకర్ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాష్ట్ర కార్యదర్శి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె ఎల్ మురలీధర్, రాయల్ మురళి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిలు గడ్డం సుబ్రమణ్యం, డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, టిడిపి నాయకులు సరిపుటి రమణ, డిష్ నాగరాజు, దలవాయి వెంకటనారాయణ, సుధాకర్ యాదవ్, సాకే లక్ష్మీనరసింహ, కుంచెపు వెంకటేష్, సాకే జయప్ప, కృష్ణకుమార్, ఫిరోజ్ అహ్మద్, మోహన్ కుమార్, సంగా తేజస్విని, నెట్టెం బాలకృష్ణ, మున్వర్, వడ్డే భవాని, తాటి మధు, ఇస్మాయిల్, రూపనగుడి రవి రాయల్, ఈడీగ నాగభూషణం, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు తప్పకుండా అందిస్తాం.

**చంద్రన్నది ప్రజా ప్రభుత్వం.... ప్రజా సంక్షేమ ప్రభుత్వం.**

**ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి జులై ఐదు 05 :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తినియోజకవర్గంలోని పుట్టపర్తి మండలంలోని కొట్లపల్లి గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వం పాలన అనే కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూరకు అనుహ్యంగా 90 సంవత్సరాల వృద్ధురాలు చక్రమ్మ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా డ్యాన్స్ చేస్తూ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేయి పట్టుకొని నేను సైతం అంటూ ఇంటింటి కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా స్థానికులతో కలసి తిరిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మా లాంటి వృద్ధులకు పెద్ద కొడుకుగా ప్రతి నెల రూ. 4000 పెన్షన్ ఇవ్వడం వల్లనే సమాజంలో గౌరవంగా బతుకుతూ ఎంతో ఆనందంగా జీవితం గడుపుతున్నామని 90 ఏళ్ల వృద్ధురాలు చక్రమ్మ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి పేద మోహాల్లో చిరునవ్వులు చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఇంటింటికి కూటమిపాలన కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఏ గ్రామంలో చూసిన తనకు ప్రజల నుంచి ఆదరాభిమానాలు లభిస్తున్నాయని కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకుంటుంటే ఆ కుటుంబాల్లో ఆనందం తో పాటు చిరునవ్వు కనబడుతోందన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వం చిరకాలం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళే కార్యక్రమంలో భాగంగా కొట్లపల్లి గ్రామంలో గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు పట్టిని పరిశీలించి హాజరు కాని ఉద్యోగులకు హాజరు పట్టికలో సెలవు దిద్దారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి టిడిపి మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్రీరాం నాయక్ టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొహరం పండగ ప్రశాంతంగా జరుపు కోవాలి

**బనగానపల్లెలో మొహరం వేడుకల్లో మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో కలిసి , మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**



**అంకుశం న్యూస్ కర్నూల్ జులై 5:** బనగానపల్లి పట్టణంలో మొహరం వేడుకలు ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా ప్రారంభమైన నేపథ్యంలో.. నేటి రాత్రి పట్టణములో ఆస్థానంలో మొహర్రం వేడుకలకు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిధిగా, మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.. నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, డోన్ ఆర్డిఓ కెపి నరసింహులు, నంద్యాల జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సబీహా పర్వీన్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆస్థానంలో మొహరం వేడుకలకు .రూ 10 లక్షలు నిధులు కేటాయించడంతో ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి గారికి, మంత్రులకు నవాబ్ మీర్ ఫజిల్ అలీ ఖాన్.. కృతజ్ఞతలు తెలియజేసారు.. బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయం నుండి ఆస్థానం వరకు మైనార్టీలతో కలిసి పాదయాత్రగా వెళ్లి ఆస్థానము నందు నవాబు ఆహ్వానం మేరకు " పూల షేరా దట్టీ" నీ ఎన్ఎండి పరుఖ్ చేతుల మీదుగా సమర్పించారు.. ప్రతి ఎటా సాంప్రదాయబద్ధంగా జరిగే కార్యక్రమానికి నవాబు వారసులు మీర్ ఫజిల్ అలీ ఖాన్ బంగారు పీర్లకు దట్టీలు కట్టి ఈ వేడుకలను సంప్రదాయం కొనసాగిస్తూ.. నవాబు వారసుల సోదరులతో కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, సహచర మంత్రి పరుఖ్ ముస్లింలతో కలిపి ఆస్థానంలో ప్రత్యేకంగా ప్రార్ధనలు చేశారు..

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఆస్థానంలో జరిగే మొహరం వేడుకలకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చొరవతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూపాయల 10 లక్షల సహాయం అందించమన్నారు.. ప్రతి ఏడాది ఈ ఆనవాయితీ కొనసాగాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోరారని అందుకు తాము సైతం సహకరిస్తామని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.. రాష్ట్రంలోనే మొహరం వేడుకలు బనగానపల్లె పట్టణంలో అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు.. ..

## మంత్రి సుభాష్ కు తులాభారం నిర్వహించిన వట్రపూడి గ్రామస్తులు

**బెల్లపు కుందులతో అమ్మవారికి మొక్కు చెల్లింపు**



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 06:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పట్ల రామచంద్రపురం నియోజవర్గ ప్రజలు తమ అభిమానాన్ని చాటుకుంటూ తమ ప్రేమను పలు విధాలుగా వెల్లడి చేస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో రామచంద్రపురం నియోజకవర్గం నుంచి మంత్రి సుభాష్ అత్యధిక మెజారిటీతో గెలవాలని కోరుకుంటూ కె గంగవరం మండలం వట్రపూడి గ్రామ ప్రజలు అమ్మవారికి మొక్కుకున్నారు. ఎన్నికల్లో మంత్రి సుభాష్ అనూహ్య రీతిలో అత్యధిక మెజార్టీతో గెలవడంతోపాటు రాష్ట్ర క్యాబినెట్లో కార్మిక శాఖ మంత్రిగా కొలువు తీరిన సంగతి తెలిసిందే. నాటి నుంచి నియోజకవర్గ ప్రజల ఆలనా పాలన.. కష్టసుఖాల్లో తోడుగా ప్రజల్లో ఒకరిగా మమేకమై పనిచేస్తున్నారు మంత్రి సుభాష్. ఈ నేపథ్యంలో శనివారం వట్రపూడి గ్రామంలోని వెలగాలమ్మ తల్లి సమక్షంలో తమ మొక్కును చెల్లించుకున్నారు. అమ్మవారి సమక్షంలో బెల్లపు కుందులుతో మంత్రి సుభాష్ కు తులాభారం చేసి ఆ వెలగాలమ్మ తల్లి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసే మా నాయకుడు చల్లగా ఉండాలంటూ మనసారా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దూడల నరేష్, దూడల సతీష్, బిరద నూకరాజు, దూడల లక్ష్మీనారాయణ, బొండా గంగాధర్ రావు, బిరదా మరిడేశ్వరరావు, దాసరి సత్తిరాజు ( పెదకాపు) దూడల వీర్రాజు, గ్రామ ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పీ-4 ఆచరణాత్మక అమలుకు శ్రద్ధ వహించాలి

**నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ పై సమీక్షించిన మంత్రి సవితమ్మ**





**అంకుశం న్యూస్ పెనుకొండ జూలై 5 :**శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజక -వర్గంలోని యోజకవర్గ పరిస్థితికి అనుగుణంగా పీ-4 కార్యక్రమం ఆచరణాత్మక అమలుకు అధికారులు శ్రద్ధ వహించాలని మంత్రి సవితమ్మ తెలిపారు.పెనుకొండ లోని ఆర్డీవో కార్యాలయం భువన విజయం నందు నియోజకవర్గస్థాయి అధికారులతో సమీక్షించిన మంత్రి సవితమ్మ . ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 2047 నాటికి వందేళ్లు పూర్తి కానున్న సందర్భంగా విజన్-2047 లక్ష్యంతో వికసిత భారతదేశంగా దేశం అభివృద్ధి చెందాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న లక్ష్య సాధనకు అనుగుణంగా రాష్ట్రాన్ని హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గారు నియోజకవర్గ స్థాయి విజన్ యాక్షన్ ప్లాన్ ద్వారా లక్ష్య సాధనకు కృషి చేస్తున్నట్లు వివరించారు. పీ-4 ప్రోగ్రామ్ ద్వారా నియోజకవర్గంలో అట్టడుగున ఉన్న 7,264 కుటుంబాలను ఆదుకోవాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పీ-4 కార్యక్రమం కూడా నియోజకవర్గ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళికతో అమలు చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో %=ఊా% ఆనందరావు గారు %ఊ్రా% నరసింగప్ప గారు , ఐదు మండలాల %వీ=వా% లు ఎంపీడీఓలు , , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు

**మాట ఇస్తే మడమతిప్పని వ్యక్తి జగనన్న- మాట ఇచ్చి తప్పించుకునే వ్యక్తి చంద్రన్న**





అనపర్తి నియోజకవర్గంలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ , వైయస్ఆర్సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా , రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్ఛార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ , రాజమండ్రి పార్లమెంట్ పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి , వైయస్ఆర్సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు విజయ సారథి, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి అనపర్తి మండల పార్టీ అధ్యక్షుడు సత్తి రామకృష్ణా రెడ్డి (రాంబాబు) అధ్యక్షత వహించారు. సభలో మాట్లాడిన నాయకులు చంద్రబాబు నాయుడు వాగ్దానాలన్నీ మోసం మాత్రమేనని, జగన్ మోహన్ రెడ్డి మాటకు నిలబడే నిజాయితీ గల నాయకుడని అన్నారు.అనపర్తి నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు. నాయకులు మాట్లాడుతూ ప్రజలందరూ చంద్రబాబుతో మోసపోయారని, జగన్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

## డ్రాప్ ఔట్స్ రహిత జిల్లా గా తీర్చిదిద్దండి

**తల్లికి వందనం ద్వారా తల్లులకు ఆర్థిక సహాయం**

**జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్**



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, జూలై 05 :** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో గల పిల్లలుబడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించి శ్రీసత్యసాయి జిల్లాను డ్రాప్ ఔట్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు మెగా పిటిఎం (పేరెంట్స్ టీచర్స్ కమిటీ), %ూ%4 తల్లికి వందనం ..కార్యక్రమాలపై ఎస్పీ వి.రత్న తో కలసి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (%ూవీ%) కార్యక్రమాన్ని ఈనెల 10వ తేదీన నిర్వహించనుంది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతుంది. ఇది ఒక పండుగ వాతావరణంలో, సమగ్ర విద్యా అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించనున్నా మన్నారు. తల్లికి వదనం ..కు సంభందించి జిల్లాలో ఇప్పటివరకు 14,703 ఫిర్యాదులు అందాయని, అందులో 10,803 ఫిర్యాదులను పరిష్కరించామని మిగిలిన 3,900 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామన్నారు. జిల్లా ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ.. పిటిఎం కార్యక్రమానికి అన్ని మండలాల్లో పోలీస్ శాఖ సహకారంతో భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఐపీఆర్వో వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

